ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
గురువారం 19 సెప్టెంబరు 2024



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

విధి నిర్వహణలో జవాబుదారీతనం అవసరం

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమావేశం

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 18: విధి నిర్వహణలో సిబ్బందికి జవాబుదారితనం అవసరమని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నాలాలు, చెరువులు, బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లతో పాటు బల్దియా పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆస్తుల పూర్తి సమాచారాన్ని సేకరించాలన్నారు. 66 డివిజన్‌లలో ఉన్న పక్కా గృహాలు, బీపీఎల్ కింద నిర్మించిన ఇళ్ల వివరాలు అధికారుల వద్ద ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక తనకు సమర్పించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో పురోగతి సాధించాలన్నారు. వారికి నిర్దేశించిన ఫీజు చెల్లించే విధంగా చొరవ చూపాలన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రకటన బోర్డుల రెన్యువల్ నోటీసులు వెంటనే జారీ చేయాలన్నారు. సిబ్బందిని మానిటరింగ్ చేయాలని అదనపు కమిషనర్‌కు సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై గ్రీవెన్స్‌లో చాలా సమస్యలు పునరావృత్తం అవుతున్నాయని, బాధితుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఏసీపీలు శ్రీనివాస్‌రెడ్డి, హర్షద్, టీపీఎస్‌లు అనిల్, రజిత, రోజారెడ్డి, శ్రీకాంత్, టీపీబీవోలు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీని చంపిన గాడ్సే వారసులు నేడు దేశాన్ని పరిపాలిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. త్యాగాల కుటుంబానికి చెందిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఎన్‌డీఏ నేతలు ఉగ్రవాదుల్లా అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఈ మేరకు హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి నిరసన, ధర్నాలో ఆయన పాల్గొన్నారు. బీజేపీ, దాని మిత్రపక్షాల నేతలు చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా వైఖరేమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఇప్పటి వరకు కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. అంటే.. ఈ వ్యాఖ్యలను వారు సమర్థిస్తున్నట్లేనా..? అని అన్నారు. రాహుల్‌గాంధీ త్యాగాల కుటుంబానికి చెందిన వారన్నారు. ఆయనను కాపాడుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఎన్‌డీఏ నేతల దిష్టిబొమ్మలను దహనం చేశారు.

- హనుమకొండ సిటీ



హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో జరిగిన నిరసన సభలో మాట్లాడుతున్న మహేష్‌కుమార్‌గౌడ్, పాల్గొన్న మంత్రి పొన్నం, ఎంపీ, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు

దేశాన్ని పాలిస్తున్న గాడ్సే వారసులు

- రాహుల్‌గాంధీపై ఉగ్రవాదుల్లా బీజేపీ, ఎన్‌డీఏ నేతల వ్యాఖ్యలు
- వారిపై మోదీ, అమిత్‌షా కేసులు పెట్టాలి
- రాహుల్ కుటుంబానిది త్యాగాల చరిత్ర
- ఆ కుటుంబ చరిత్రను కనుమరుగు చేసే కుట్ర
- రాహుల్ దేశ భవిష్యత్తు.. ఆయనను కాపాడుకుంటాం..
- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్
- హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో బీజేపీ నేతల దిష్టిబొమ్మల దహనం

వివరాలు 7లో..



వైద్య కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే దొంతి

నేడు నర్సంపేట వైద్య కళాశాల ప్రారంభోత్సవం

7

- హాజరవనున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

మెరుగైన వైద్యం అందించాలి

- కలెక్టర్ సత్యశారద
- ఎంజీఎం హెచ్‌వోడీలతో సమీక్ష

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 18: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి హెచ్‌వోడీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రికి ప్రతీ రోజు సుమారు 2వేల మంది అవుట్ పేషెంట్లు వస్తున్న దృష్ట్యా ఓపీ యూనిట్‌ను వయోవృద్ధుల వార్డుకు మార్చాలన్నారు. వయోవృద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పీఎంఎస్ఎస్‌వైకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఓపీ వార్డును నవీకరించి రోగులు, అటెండెంట్‌ల విశ్రాంతి కోసం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రోగుల సౌకర్యార్థం ఓపీలో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. సమావేశంలో ఆర్ఎంవోలు శ్రీనివాస్, మురళి, శేష, రేడియాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ, రేడియో థెరపీ, పీడియాట్రిక్స్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 18: పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి రామిరెడ్డితో కలిసి గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే

(మిగతా 8వ పేజీలో)

కారుకు సుందర్‌రాజ్ గుడ్ బై?

- కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరే అవకాశం
- ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి పార్టీకి దూరం
- పట్టించుకోని బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నేతలు



వివరాలు 6లో..



మహా వరంగల్!

నగర విస్తరణ దిశగా యంత్రాంగం అడుగులు

“ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. 'కుడా' శివారులోని కొన్ని గ్రామ పంచాయతీలను విలీనం చేసి నగర పరిధిని పెంచాలని సంకల్పించింది. ఈ మేరకు కుడా పరిధిలో ఏఏ గ్రామాలను కొత్తగా తీసుకురావాలనే విషయంలో ఆస్కి (అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) సహాయంతో 150 గ్రామాలతో ఒక జాబితాను రూపొందించింది. ప్రస్తుతం కుడా పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు ఉండి ఇప్పటికీ కుడా పరిధిలోకిరాని గ్రామాలను ప్రధానంగా ఎంపిక చేశారు. ఈ మేరకు హుస్నాబాద్, వర్ధన్నపేట, భూపాలపల్లి, పరకాల, నర్సంపేట, జనగామ ఎమ్మెల్యేలకు 'కుడా' విస్తరణపై సమాచారం కూడా ఇచ్చారు. విలీనంపై ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోంది. 'కుడా'లో విలీనానికి అనుకూలంగా కొన్ని తీర్మానాలు చేసి పంపించాలని గ్రామ పంచాయతీలకు కలెక్టర్ల కార్యాలయాల నుంచి సర్క్యులర్లు జారీ అయ్యాయి. ”

- 'కుడా' పరిధిలో చేరనున్న మరికొన్ని గ్రామాలు
- మరో 150 గ్రామాల విలీనానికి కసరత్తు
- కొనసాగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ
- కొన్ని చోట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకత
- అభివృద్ధి కోసం కలిసి రావాలని అధికారుల సూచన
- ప్రయోజనాలను వివరించేందుకు త్వరలో ప్రచారం

హనుమకొండ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నగర జనాభా క్రమంగా పెరుగుతోంది. ఆ మేరకు నగరం కూడా విస్తరిస్తోంది. నగర శివారు గ్రామాలు సైతం పట్టణీకరణ ప్రభావానికి లోనవుతున్నాయి. నగర శివార్లలో ఇప్పుడు ఎక్కడచూసినా రియల్ వెంచర్లు, అపార్టుమెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు, కాలనీలు వెలుస్తున్నాయి. ఇది సంతోషించదగిన పరిణామమే.. అయినా అది ప్రణాళికాబద్ధంగా జరగకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో మౌలిక సదుపాయాలు కనుమరుగై పౌరజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరాన్ని మహా హైదరాబాద్‌గా విస్తరిస్తున్నట్టే.. వరంగల్ నగరాన్ని కూడా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా 'కుడా' పరిధిలోకి నగర శివార్లలో ఉన్న మరో 150 గ్రామాలను విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తు జరుగుతోంది.

ప్రజాభిప్రాయ సేకరణ

విలీనంపై ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోంది. 'కుడా'లో విలీనానికి అనుకూలంగా కొన్ని తీర్మానాలు చేసి పంపించాలని గ్రామ పంచాయతీలకు కలెక్టర్ల కార్యాలయాల నుంచి సర్క్యులర్లు జారీ అయ్యాయి. హుస్నాబాద్, వర్ధన్నపేట, భూపాలపల్లి, పరకాల, నర్సంపేట, జనగామ ఎమ్మెల్యేలకు 'కుడా' విస్తరణపై సమాచారం కూడా ఇచ్చారు. అయితే కొన్ని గ్రామాల్లో ప్రజలు విలీనం పట్ల సానుకూలత వ్యక్తం చేస్తుండగా, మరికొన్ని గ్రామాల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. గ్రామ సభల్లో విలీనాన్ని వ్యతిరేకిస్తూ ఏకంగా తీర్మానాలు కూడా చేస్తున్నారు. అయితే మెజారిటీ గ్రామాల ప్రజలు మాత్రం 'కుడా'లో కలవడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రజల్లో వ్యతిరేకతకు కారణం విలీనం పట్ల అపోహలు ఉండడమే. 'కుడా'లో తమ గ్రామం విలీనమైతే ఇంటి పన్నులు పెరుగుతాయని, అభివృద్ధి పనులపేరుతో తమ భూములను స్వాధీనం చేసుకుంటారని, భూముల ధరలు పెరిగి సామాన్యులు ఇళ్ల స్థలాలు కొని ఇల్లు కట్టుకునే పరిస్థితి ఉండదన్న అభిప్రాయం పల్లెవాసుల్లో నెలకొని ఉంది. దీంతో తాము 'కుడా'లో ససేమిరా చేరమని మొండికేస్తున్నారు.

అపోహ మాత్రమే..

'కుడా'లో విలీనమైనంత మాత్రాన ఎలాంటి ఇబ్బందులు ఉండవని 'కుడా' అధికారులు అంటున్నారు. ఇదంతా అపోహ మాత్రమేనని కొట్టిపారేస్తున్నారు. ఇంటి పన్నుల పెంపువంటివేమీ ఉండవని చెబుతున్నారు. 'కుడా' పరిధిలోకి ఇప్పటికే వచ్చిన గ్రామాల్లో చోటు చేసుకున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన చూస్తే తెలుస్తుందంటున్నారు. 'కుడా' పరిధిలోని విలీన గ్రామాల్లో కోట్లాది రూపాయలు వ్యయం చేసి రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, పార్కుల ఏర్పాటువంటి పనులు చేపట్టిందని గుర్తు చేస్తున్నారు. 'కుడా' పరిధిలోని నియోజకవర్గాల్లో రూ.200కోట్లతో వివిధ పనులు చేపట్టింది. 'కుడా'లో గ్రామాల విలీనం వల్ల భారీ ప్రాజెక్టుల అమలు చేపట్టినప్పుడు ఎలాంటి అడ్డంకులు ఉండవని చెబుతున్నారు. ఈ గ్రామాల్లో 'కుడా' స్పష్టమైన ప్రణాళికను రూపొందించి ఉండడం వల్ల అన్ని అనుమతులు సులభంగా లభిస్తాయని అంటున్నారు.

కుడా అభివృద్ధి పనులు

'కుడా' పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే విలీన గ్రామాల్లో 2014 నుంచి 2024 వరకు పదేళ్ల కాలంలో రూ.280కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టింది. 2024-25 సంవత్సరానికిగాను రూ.483.05 కోట్ల అంచనా వ్యయంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.30కోట్ల వ్యయంతో భద్రకాళి మాడవీధులు, రూ.74.50 కోట్ల వ్యయంతో వరంగల్ బస్‌స్టాండ్, రూ.250కోట్ల వ్యయంతో ఆర్‌టీవో ఆఫీసు సర్కిల్ నుంచి ఏనుమాముల మార్కెట్ వరకు ఇన్నర్ రోడ్డు రూ.30కోట్లతో ఉనికిచెర్లలో 135ఎకరాల్లో మోడల్ లేఅవుట్ అభివృద్ధి, రూ.30కోట్లతో కాళోజీ కళాక్షేత్రం, రూ.14కోట్లతో పశ్చిమ నియోజకవర్గంలో ఏడు ప్రధాన సీసీ రోడ్ల నిర్మాణం కుడా పూర్తి చేసింది. ఈ అభివృద్ధి పనుల్లో ఎక్కువ భాగంగా ఎక్కువగా విలీన గ్రామాల్లోనే జరిగాయి. గరిష్టంగా కుడా తన పరిధిలోని ఒక్కో నియోజకవర్గంలో సుమారు రూ.50కోట్ల అభివృద్ధి పనులు చేసింది. ఈ దృష్ట్యా 'కుడా'లో కొత్తగా ప్రతిపాదించిన గ్రామాల విలీనం వల్ల వాటికి ఎలాంటి నష్టం ఉండబోదని, పైగా మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని కుడా అధికారులు చెబుతున్నారు.

'కుడా' పరిధి

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ 1981లో ఏర్పాటైంది. మొదట 60 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే ఉండేది. ప్రస్తుతం 1,805 చ.కి.మీ. పరిధిలో విస్తరించి ఉంది. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల పరిధిలోని మొత్తం 19 మండలాలలోని 181 గ్రామాల్లోని 3.3లక్షల ఇళ్లలో ఉన్న 14లక్షల మంది ఉన్నారు. హనుమకొండ జిల్లాలోని 11 మండలాలలైన భీమదేవరపల్లి, ధర్మసాగర్, ఎల్కతుర్తి, హనుమకొండ, హసన్‌పర్తి, ఐనవోలు, కమలాపూర్, కాజీపేట, వేలేరు, ఆత్మకూరు, దామెర మండలాలు.. వరంగల్ జిల్లాలోని ఐదు మండలాలైన వరంగల్, ఖిలా వరంగల్, వర్ధన్నపేట, గీసుకొండ, సంగెం మండలాలు.. జనగామ జిల్లాలోని 3 మండలాలైన చిలుపూరు, స్టేషన్‌ఘనపూర్, జఫర్‌గడ్ మండలాల్లో విస్తరించి ఉన్నాయి. పట్టణాల్లో మౌలిక సదుపాయాల ప్రణాళికను రూపొందించేందుకు, ఆ మేరకు అభివృద్ధి పనులు చేపట్టడానికి కుడాకు ప్రభుత్వం అధికారాలు ఇచ్చింది.

కొత్తగా చేరే మండలాలు

'కుడా' పరిధిలోకి కొత్తగా వచ్చే మండలాలు.. పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, జనగామ పట్టణాలతో పాటు కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న హుజూరాబాద్ ఉన్నాయి. 'కుడా' విస్తరణలో భాగంగా నర్సంపేట, నియోజకవర్గంలోని చెన్నారావుపేట, దుగ్గొండి, నర్సంపేట, అలాగే పరకాల నియోజకవర్గం నుంచి పరకాల, నడికూడ, జనగామ నియోజకవర్గం నుంచి జఫర్‌గడ్, లింగాల ఘనపురం, జనగామ నియోజకవర్గం నుంచి జనగామ, జనగామ రూరల్, వర్ధన్నపేట నియోజవర్గం నుంచి పర్వతగిరి మండలాలు విలీనం కానున్నాయి.



ముఖ్యమంత్రిని నమ్మితే నట్టేట ముంచుతాడు

- కోర్టు ఆదేశించినా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలెందుకు తీసుకోవడం లేదు?
- నిజాయితీ పరుడినని చెప్పుకొనే కడియం కాంగ్రెస్‌లో ఎందుకు చేరారు
- దేశంలో రక్షణ లేకుంటే రాహుల్, ఆయన చెల్లెలు ఎలా తిరుగుతున్నారు?
- మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఘాటు వ్యాఖ్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

మిల్స్‌కాలనీ(వరంగల్), సెప్టెంబరు 18 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నమ్మితే నట్టేట ముంచుతాడని, ఆయనవన్నీ మోసపూరిత మాటలేనని బీజేపీ నేత, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు విమర్శించారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం వరంగల్ వచ్చిన ఆయన మట్టెవాడలోని ఎస్ఎస్‌కే సేవా సమాజ్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే విశ్వసనీయత లేని పార్టీ అని, దేశంతో పాటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ దృష్టి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డే కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి తర్వాత అవి పార్టీ కండువాలు కాదని, దేవుడి కండువాలని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కోర్టు ఆదేశించినా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అసలు కౌశిక్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమానికి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు భాషను మార్చుకోవాలని, సభ్యత సంస్కారాలతో మెలగాలని హితవు పలికారు. రవ్వంతరెడ్డి, 'ట్విట్టర్ టిల్లు' కేటీఆర్‌లు రాష్ట్రానికి ప్రమాదమన్న ఆయన.. వారిద్దరు సాయంత్రం మాట్లాడుకుంటున్నారని ఆరోపించారు. లేదంటే జన్వాడ ఫాంహౌస్ ఎందుకు కూలడం లేదో సమాధానం చెప్పాలన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ డ్రామా ఆడుతోందని, హైడ్రాను సమర్థించిన మొట్టమొదటి వ్యక్తిని తానేనని, చట్టబద్ధంగా అందరిపైనా హైడ్రా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో కారు స్టీరింగ్ పట్టుకున్న ఒవైసీ ఇప్పుడుకాంగ్రెస్‌కు చేయూతనిస్తున్నారని, అందుకే సల్కం చెరువులోని కట్టడాలు కూలడం లేదన్నారు. రాష్ట్రంలో వింత పరిస్థితి నెలకొందని వ్యంగమాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ను, కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డిని నమ్మడం లేదని, అందుకే ఫిరాయింపుదార్లకే పదవులన్నీ కట్టబెడుతున్నారని రఘునందన్‌రావు మండిపడ్డారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ సచివాలయం ముందు పీవీ విగ్రహాన్ని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాని ఎందుకు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలోని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేయడమేంటని ఇప్పుడు బీఆర్ఎస్ వాళ్లు తెగ బాధపడుతున్నారని, కానీ వారి హయాంలో బండి సంజయ్‌పై ఈ జిల్లాలోనే జరిగిన దాడి, అలాగే అర్వింద్‌పై జరిగిన దాడులు కనబడలేదా అని ప్రశ్నించారు. తానే నిజాయితీపరుడనని చెప్పుకునే కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఎందుకు మారారన్నారు. పార్టీ ఫిరాయింపుల కేసులపై న్యాయస్థానాలు ఆలోచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టులతో సహా అందరిని మోసం చేశారన్నారు. రాష్ట్రంలో బీజేపీ చాపకింద నీరులా విస్తరిస్తుందన్నారు. వికసిత భారత్‌ను ఆవిష్కరించే దిశగా ప్రధాని మోదీ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మామునూరు ఎయిర్‌పోర్టుకు అవసరమైన స్థలాన్ని అందజేస్తే ఆరు నెలల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణం ప్రారంభం చేయిస్తామన్నారు. ఇక దేశంలో రక్షణ లేదని రాహుల్ గాంధీ అవివేకంగా మాట్లాడుతున్నారని, రక్షణ లేకపోతే ఆయన, ఆయన చెల్లెలు ఎలా తిరుగుతున్నారని ప్రశ్నించారు. నాడు వారి ప్రభుత్వంలోనే ఇందిరా గాంధీ హత్య, సిక్కులను ఊచకోత లాంటి సంఘటనలు జరిగాయని గుర్తుచేశారు.

సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్‌సా, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ వన్నాల శ్రీరాములు, పొట్టి శ్రీనివాస్‌గుప్త, మార్టిన్ లూథర్, రాణాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు సుందర్‌రాజ్ గుడ్ బై?

- కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరే అవకాశం
- ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి పార్టీకి దూరం

రాంనగర్, సెప్టెంబరు 18: కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉం టున్న మాజీ కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రా జ్ కారు దిగేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. సుం దర్‌రాజ్‌తో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీ నేత లు ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో తన శ్రేయోభిలాషులతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచా రం. ఏపార్టీలోకి వెళ్లినా సముచితస్థానం ఉంటుం దనే హామీ లభించినట్లు తెలిసింది.

కాగా, 2001 నుంచి బీఆర్ఎస్‌లో పనిచేస్తున్న సుందర్ రాజ్.. 2015, 2021, 2024లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ టికెట్ ఆశించారు. పార్టీ అధిష్ఠానం సుందర్‌రాజ్ కు ఇవ్వకుండా దాటవేస్తూ వచ్చింది. అధి ష్ఠానం నిర్ణయానికి కట్టుబడిన సుందర్‌రాజ్.. పార్టీ ఇచ్చి న కార్యకలాపాలను విజయవంతం చేశారు. ప్రతీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాస్టర్జీ కళాశాలల అధినేత గా, ప్రైవేటు కళాశాలల సంఘం రాష్ట్ర నేతగా యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రాడ్యుయేట్స్‌ను ఏకతాటిపై తీసుకువచ్చి బీఆర్ ఎస్ అభ్యర్థి గెలుపులో తనదైన పాత్ర పోషించా డు. ఈ క్రమంలో సుందర్‌రాజ్‌కు బీఆర్ఎస్ అధి ష్ఠానం 2022 ఏప్రిల్ 4వ తేదీన కుడా చైర్మన్‌గా అవకాశం కల్పించింది. అయితే ఆయన ఈ పద విలో కనీసం యేడాది కూడా ఉండ లేదు. కింద టేడు నవంబర్‌లో జరిగినఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కుడా చైర్మన్ పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. 8 నెలలు మాత్రమే కుడా చైర్మన్‌గా పదవిలో సుందర్‌రాజ్ ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో..

కుడా చైర్మన్ పదవి కోల్పోయిన క్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్‌ను సుందర్‌రాజ్ ఆశిం చారు. అయితే బీజేపీని వీడి బీఆర్ఎస్‌లోకి వచ్చి న రాకేష్‌రెడ్డికి అధిష్ఠానం టికె ట్ ఇచ్చింది. రాకేష్‌రెడ్డిని తీసు కురావడంలో బీఆర్ఎస్‌కు చెం దిన ఒక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిం దే. తనకు అవకాశం ఇవ్వకపో వడంతో మనస్తాపానికి గురైన సుందర్‌రాజ్.. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో అమెరికా వెళ్లారు. తిరిగి వచ్చి ఐదు మాసాలుగా పార్టీ కార్య కలా పాలకు దూరంగా ఉంటున్నారు. నూతనంగా బీసీ సం ఘాన్ని ఏర్పాటు చేసి సభలు, సమావే శాలు నిర్వహిస్తున్నా రు. పార్టీకి దూరమైన సుం దర్‌రాజ్‌ను పార్టీ నేతలు పలకరించిన పాపాన పోలేదని తెలిసింది. ప్రతీ పార్టీ కార్యక్ర మంలో కీలక పాత్ర పోషించే ఆయన.. దూరంగా ఉండ టం పట్ల స్థానిక నేతలు సైతం స్పందించలేదని సమాచారం. అటు అధిష్ఠానం, ఇటు స్థానిక నేతలు పట్టించుకోకపోవ డంతో సుందర్‌రాజ్ పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. సుందర్‌రాజ్ బీఆర్ఎస్ వీడితే పట్టభద్రులు దూరమయ్యే అవకాశం ఉందని శ్రేణులు చర్చించుకుంటున్నారు.



వర్సిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబుపై వేటుకు రంగం సిద్ధం!

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 18: కాకతీయ యూనివర్సిటీ భూ కబ్జాల ఆరోపణల నేపథ్యంలో తొలుత సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబుపై వేటు పడనున్నట్లు తెలిసిం ది. వర్సిటీ భూ కబ్జాల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జాయింట్ ఇన్‌స్పెక్షన్ బృందం అధికారులు చేసిన సిఫార్సుల మేరకు కఠిన చర్యలకు రంగం సిద్ధమై నట్లు విశ్వసనీయ సమాచారం. వర్సిటీలోని 229 సర్వే నెంబర్‌లో అశోక్‌బాబు తోపాటు మరికొందరు అక్రమంగా ఇళ్లు నిర్మించడమే కాకుండా కబ్జాలకు పాల్పడినట్లు తాజాగా తేలిదిఇ. సర్వేల ఆధారంగా వర్సిటీ 229 సర్వేనెంబర్‌లో భూకబ్జాలపై స్పష్టత రావడంతో జిల్లా రెవెన్యూ అధికారులు రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెలిసింది. రెవెన్యూ, విజిలెన్స్ అధికారుల సర్వే రిపోర్టుల ఆధారంగా ఏఆర్ పి.అశోక్‌బాబుపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని వర్సిటీ లో జోరుగా చర్చ నడుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశమున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

కాగా, వర్సిటీలో టీచింగ్, నాన్ టీచింగ్ విభాగంలో ఏఆర్‌గా పనిచేసిన కాలంలో ఏఆర్ అశోక్‌బాబు వర్సిటీ పాలక మండలిలో, వర్సిటీ భూ కమిటీలో సభ్యుడిగా, కన్వీనర్‌గా పనిచేశారు. అయితే అశోక్‌బాబు పాలక మండలిలో, భూకమిటీ నుంచి తొలగించాలని పాలక మండలి సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికా రులు కోరినప్పటికీ అప్పటి వీసీ టి.రమేశ్ తొలగించకుండా కొనసాగించారు. విద్యార్థిసంఘాల ఆందోళనలు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూకమిటీని నుంచి చివరకు అశోక్‌బాబును తొలగించాల్సి వచ్చింది. అయితే ఆ సమయంలో అశోక్‌బాబుపై చాలా అరోపణలు వచ్చాయి. అనుకూ లమైనవారికి వర్సిటీలో అత్యున్నత పదవులు కట్టబెట్టబెట్టడంలో సహకరించార ని, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల పట్ల సరిగా వ్యవహరించేవారు కాదనే ఆరోప ణలున్నాయి. తనకు వత్తాసు పలికిన వారికి పార్టుటైమ్ ఉద్యోగాలు కట్టబెట్టిన ట్లు తెలిసింది. అలాగే వర్సిటీలో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి.

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | బికాన్ - హైటెక్‌సిటీ | సివిలర్ - ఎర్రమంజిల్ | సివిలర్ - మూసారాంబాగ్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్‌కెఐ నోమా - మల్లాపూర్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జీఎస్ఎమ్ - మదీనగూడ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ
ఎస్‌2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | PVN 70ఎంఎం - నల్గొండ | శ్రీరమణ - నాగర్‌కర్నూల్ | భవాని 70 - కొత్తకోట | నేషనల్ 70 - కల్వకుర్తి | శ్రీకృష్ణ 70 - నందిపేట్ | శ్రీనివాస - చొప్పదండి | శ్రీనివాస - నర్సాపూర్ | వెంకటేశ్వర - పరిగొండ

SKML MOTION PICTURES THRO GANESH BHARI 9296509333,9299992173

రేపే బ్రహ్మాండమైన విడుదల

హీరో విశ్వంత్ (కేరింత ఫేమ్) నటించిన 'మ్యూజికల్ లవ్‌స్టోరీ'




సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | బికాన్ - హైటెక్‌సిటీ | సివిలర్ - ఎర్రమంజిల్ | సివిలర్ - మూసారాంబాగ్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్‌కెఐ నోమా - మల్లాపూర్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ
జీఎస్ఎమ్ - మదీనగూడ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మంజీరా మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మంత్రా మాల్ - అత్తాపూర్ | సుధా - శాలిబండ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | సినిమాస్ - బాలానగర్ | సినీ మాక్స్ - చందానగర్ | లక్ష్మీనరసింహా - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | హైపర్ మాల్ - సనత్‌నగర్ | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా షెహెన్‌షా - చింతల్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | మూవీమ్యాక్స్ - మౌలాలి | జె.పి.సినిమాస్ - చందానగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | సాయి డీలక్స్ - నర్సాపూర్ | మల్టిప్లెక్స్ - సూర్యాపేట | మనయోంబి - ముక్తిపాడు | రామకృష్ణ - నకిరేకల్ | కనకదుర్గ - గంగావతి | పూర్ణిమ - రాయచూర్ | మహేశ్వరి - బాన్సువాడ | శ్రీసాయిరాం - ఖమ్మం | నటరాజ్ - నిజామాబాద్

RELEASING BY SAHASRA ENTERTAINMENTS THRO PARAM JYOTHI FILMS 9848028739,9299999549

రేపే బ్రహ్మాండమైన విడుదల



INOX జీఎస్ఎమ్ మాల్ - మదీనగూడ 12.30pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.30pm
INOX అశోక - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.45pm

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | బికాన్ - హైటెక్‌సిటీ | సివిలర్ - ఎర్రమంజిల్ | సివిలర్ - మూసారాంబాగ్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్‌కెఐ నోమా - మల్లాపూర్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎస్‌2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | వేణుమాల్ - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | ఆదిత్య థియేటర్ - ఖమ్మం | PVN 70 - నల్గొండ | వెంకటేశ్వర - గద్వాల | తిరుమల - మెదక్ | లక్ష్మీ థియేటర్ - మాల్ | బృందావన్ - ఆర్మూర్ | వెంకటేశ్వర - కోదాడ | లక్ష్మీ - హుజూరాబాద్ | తిరుమల - గజ్వేల్ | పూర్ణిమ - రాయచూర్

MG MOVIES 9989522999

రేపే బ్రహ్మాండమైన విడుదల



మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
లక్ష్మీకళ సినిప్రైడ్ - మూసాపేట్ 11.00am


అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్ 11.30,6.30

జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm

సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జీఎస్ఎమ్ - మదీనగూడ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఎస్‌2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | వేణుమాల్ - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | సాయిరాం 70ఎంఎం - ఖమ్మం

NTR CINEMAS 9030161717

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీ కృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | BR హైటెక్ ఎ/సి - మాదాపూర్

జెమిని 70 - వరంగల్ | అమృత 70 - హన్మకొండ | దేవి 70 - జనగాం | వినోద 70 - ఖమ్మం | పూర్ణ - కొత్తగూడెం | మమత 70 - కరీంనగర్ | దుర్గ 70 - జగిత్యాల | విజయ్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | రామకృష్ణ - షాద్‌నగర్ | మల్టీప్లెక్స్ - గద్వాల్ | నటరాజ్ - నల్గొండ | వెంకటేశ్వర - మిర్యాలగూడ | జెమిని - మంచిర్యాల | తిరుమల - జాండూర్



శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00

శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
పెవిలియన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి - కొత్తపేట 11.15,6.15
తాళ్కూరి - ఇసిఐఎల్ 11.15,6.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.30PM
ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.10AM
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00PM

GLOBAL CINEMAS RELEASE




విమల్ 70 - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

జగదాంబ 70 - ఘట్‌కేసర్ | రాజధాని 70 - దిల్‌సుఖ్ నగర్ | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
శ్రీరాములు - మూసాపేట | తారకరామ 70 - కాచిగూడ | రామకృష్ణ 70 - ఆబిడ్స్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్
శివశక్తి 70 - కాప్రా | సాయిరాం - మల్కాజ్‌గిరి | విజేత 70 - బోరబండ | వైజయంతి 70 - నాచారం
సూపర్ 70 - బాలాపూర్ | శ్రీరమణ 70 - అంబర్‌పేట్ | జ్యోతి 70 - ఆర్‌సిపురం | సంపూర్ణ 70 - వనస్థలిపురం
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ | తాళ్కూరి 70 - ఇసిఐఎల్ | భుజంగ 70 - జీడిమెట్ల | సాయిరంగ 70 - మియాపూర్
నర్తకి 70 ఎంఎం - అల్వాల్ | అలంకార్ 70 - లంగర్‌హౌజ్ | శ్రీప్రేమ 70 - తుక్కుగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | తారకరామ 70ఎంఎం - కాచిగూడ
ఇంద్ర వెంకటరమణ - కాచిగూడ | రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ | లక్ష్మి క.మం 70ఎంఎం - అల్వాల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (ఒక్కరోజు మాత్రమే)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40am

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | బికాన్ - హైటెక్‌సిటీ | సివిలర్ - ఎర్రమంజిల్ | సివిలర్ - మూసారాంబాగ్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్‌కెఐ నోమా - మల్లాపూర్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జీఎస్ఎమ్ - మదీనగూడ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ

NTR CINEMAS 9030161717

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 2.00,9.00

GLOBAL CINEMAS RELEASE

దేశాన్ని పాలిస్తున్న గాడ్సే వారసులు!

● ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఉగ్రవాదుల్లా బీజేపీ, ఎన్డీఏ నేతల వ్యాఖ్యలు ● వారిపై మోదీ, అమిత్‌షా కేసులు పెట్టాలి
● టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ ● హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో బీజేపీ నేతల దిష్టిబొమ్మల దహనం



అంబేద్కర్ జంక్షన్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, పక్కన ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

హనుమకొండ సిటీ, సెప్టెంబరు 18: భారతదేశాన్ని గాడ్సే వారసులు పాలిస్తున్నారని, ప్రజాస్వామ్య విలువలను పాతిపెడుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీపై బీజేపీ, ఆ పార్టీ మిత్రపక్షాల నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్‌లో రాహుల్‌గాంధీపై బీజేపీ, ఎన్‌డీఏ నేతలు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ధర్నా, నిరసన సభ జరిగింది. బీజేపీ మంత్రి రవనీత్‌సింగ్ బిట్టు, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు.

బీజేపీకి చెందిన రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్, శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్, యూపీ మంత్రి రఘురాజ్‌సింగ్, బీజేపీ నాయకుడు దర్వీందర్ సింగ్‌లు తీవ్రవాదుల్లా మాట్లాడారని మండిపడ్డారు. బాధ్యతగల ప్రజాప్రతినిధులై ఉండి మరో ప్రజాప్రతినిధి అయిన రాహుల్‌గాంధీపై అప్రజాస్వామికంగా, తీవ్రవాదుల్లా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు పునరుద్ఘాటించారు. బీజేపీ, దాని మిత్రపక్షాల నేతల వ్యాఖ్యలపై ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే స్పందించాలని, ఆ నలుగురి వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా? లేక వ్యతిరేకిస్తున్నారా? తేలాల్సి ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం, గౌరవం ఉంటే.. ప్రధానమంత్రి ఆ నలుగురిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అప్రజాస్వామికులను గౌరవిస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

రాహుల్‌గాంధీ కుటుంబానికి త్యాగాల చరిత్ర

రాహుల్‌గాంధీ కుటుంబానికి త్యాగాల చరిత్ర అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మోతీలాల్ నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ వరకు దేశం కోసం త్యాగాలు చేశారని, జైలుకు వెళ్లారన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలే అర్పించారన్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని దేశ ఐక్యత, అభివృద్ధి కోసం తపిస్తున్న రాహుల్‌గాంధీని ఒకరు టెర్రరిస్టు అని, మరొకరు ఆయన నాలుక కోస్తే వాళ్లకు రూ.11లక్షల బహుమానం ఇస్తామని, ఇంకొకరు రాహుల్‌గాంధీకి వాళ్ల నాయనమ్మకు పట్టిన గతే పడుతుంది.. అంటూ భయానక వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలంతా ఖండిస్తున్నారన్నారు. అయినా మోదీ, అమిత్‌షాలు మాత్రం నోరు మెదపడం లేదని విరుచుకుపడ్డారు. జమ్మూ కశ్మీర్, మహారాష్ట్రల్లో బీజేపీ, శివసేన కనుమరుగు కానుందని, రానున్నరోజుల్లో హరియానాలో కాంగ్రెస్ అధికారంలోకి రానుందని, దీనిని జీర్ణించుకోలేని బీజేపీ.. రాహుల్‌గాంధీపై అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు గురిచేస్తోందని ఆరోపించారు. రాహుల్.. ఆయన కుటుంబ చరిత్రను కనుమరుగు చేయాలనే కుట్రలు బీజేపీ పన్నుతోందన్నారు. రాహుల్‌కు ఏమైనా హాని జరిగితే బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాహుల్‌గాంధీ దేశ ప్రజల భవిష్యత్తు అని, ఆయనను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మౌనంగా ఉందని, బీజేపీతో ఆ పార్టీ లోపాయికారి ఒప్పందమే ఇందుకు నిదర్శనమని మహేశ్‌కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. దేశంలో కుల, మత వైషమ్యాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనే బీజేపీకి ప్రజలే మరింత గుణపాఠం చెబుతారన్నారు. మోదీ, అమిత్‌షాలకు చిత్తశుద్ధి ఉంటే ఇకనైనా ఆ నలుగురిపై కేసులు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

కిషన్‌రెడ్డి, బండి సంజయ్ స్పందించాలి

రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆ నలుగురిపై బీజేపీ అధిష్ఠాన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని, ముఖ్యంగా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు స్పందించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. బీజేపీ అడుగులకు మడుగులు ఒత్తే బీఆర్ఎస్ నేతలు కిమ్మనడం లేదని దుయ్యబట్టారు. ప్రధాన మంత్రి మోదీ, ఆయన తల్లిపై వ్యాఖ్యలు చేయాలనుకుంటే తాము చేయలేమా?.. అది సంస్కారం కాదని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

గాంధీ కుటుంబం కాలి గోటికి సరిపోరు

బీజేపీ నేతలు రాహుల్‌గాంధీ కుటుంబం కాలి గోటికి సరిపోరని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ త్యాగాలు ముందు బీజేపీ నేతలెంత? అని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ సారయ్య, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు,



ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



ప్రసంగిస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు



ప్రసంగిస్తున్న మేయర్ గుండు సుధారాణి



మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ

వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీపై ఈగ వాలినా ఊరుకోమని హెచ్చరించారు. దేశంలో వైషమ్యాలు, ద్వేషాలు సమసి అన్నివర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో విలసిల్లాని, దేశం అభివృద్ధి చెందుతూ ఐక్యంగా ఉండాలని రాహుల్‌గాంధీ కోరుకుంటుంటే.. బీజేపీ నేతలు ప్రజాస్వామ్య విలువలను పాతర పెట్టేలా వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. రాహుల్‌గాంధీ రాజకీయ ఉన్నతిని జీర్ణించుకోలేకే బీజేపీ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసాచారి, ఆనంద్ మోజెస్, జీడబ్ల్యూఎంసీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్ రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళా, టీపీసీసీ నాయకులు శ్రీనివాసాచారి, కూచన రవళి, ఎం.డి. అంకూస్, మార్క విజయ్, ఆనంద్ మోజెస్, డాక్టర్ శ్రవణ్, వీసం సురేందర్‌రెడ్డి, నాయిని లక్ష్మారెడ్డి, రజాలీ, బుచ్చిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊకల్ నాగేంద్రస్వామి, భద్రకాళి సన్నిధిలో..

వరంగల్ కల్చరల్ / గీసుగొండ, సెప్టెంబరు 18: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బొమ్మగాని మహేశ్‌కుమార్ గౌడ్ బుధవారం తొలిసారి వరంగల్ పర్యటనకొచ్చారు. తొలుత ఆయన గీసుగొండ మండలం ఊకల్ గ్రామంలోని శ్రీబాల నాగసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే 40 రోజులుగా విజయ పాశుపత పారాయణం జపించిన ఆయన రక్ష కంకణాన్ని స్వామి వారికి తిరిగి చెల్లించారు. ఈ సందర్భంగా సుదర్శనాచార్యులు, శ్రీహర్షాచార్యులు మహేశ్‌కుమార్ గౌడ్‌కు తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. నెమలి పింఛాలమాలతో సత్కరించారు.



టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భద్రకాళి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేస్తున్న ఈవో, అర్చకులు

అనంతరం వరంగల్‌లోని చారిత్రక భద్రకాళి అమ్మవారి దేవాలయానికి చేరుకున్న మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ఈవో శేషు భారతి ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అక్కడ వల్లభగణపతిని దర్శించుకున్న తర్వాత భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయ మహా మండపంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, పుల్లా పద్మావతి తదితరులకు అర్చకులు శేషు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈవో శేషు భారతి అమ్మవారి శేష వస్త్రాలు, చిత్రపటాలను బహూకరించారు. అనంతరం ఆలయం వెలుపల పీసీసీ అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ తాను కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు మీసాల ప్రకాష్, గోపాల నవీన్‌రాజు, శ్రీనివాస్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఊకల్ ఆలయంలో పీసీసీ అధ్యక్షుడి వెంట మంత్రి పొన్నం, ఎమ్మెల్యేలతో పాటు పార్టీ గీసుగొండ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, అధికార ప్రతినిధులు చాడా కొమురారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, కందకట్ల కళావతి, హైకోర్టు అడ్వకేట్ తీగల రాజేష్‌గౌడ్, ఏసీపీ తిరుపతి, సీఐ నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ బాబురావు, కొత్తగట్టు రాజేందర్, నాయకులు కూసం రమేష్, కందకట్ల నరహరి, నాగరాజు, మాజీ సర్పంచ్ నాగదేవత, వీరారావు తదితరులు పాల్గొన్నారు.



ఊకల్ నాగేంద్రస్వామి ఆలయంలో మహేష్‌కుమార్‌గౌడ్, పొన్నంకు ప్రసాదం అందిస్తున్న అర్చకులు సుదర్శనాచార్యులు, శ్రీహర్షాచార్యులు

పీసీసీ చీఫ్‌కు ఘన స్వాగతం

టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా హనుమకొండకు వచ్చిన మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మడికొండలో ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. నిరసన అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్న భోజనం చేశారు. అక్కడి నుంచి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు జమ్మికుంటకు బయలుదేరారు.



వైద్య కళాశాల భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ప్రారంభానికి సిద్ధమైన నర్సంపేట వైద్య కళాశాల భవనం

నేడు నర్సంపేట వైద్య కళాశాల ప్రారంభోత్సవం

హాజరవనున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నర్సంపేట, సెప్టెంబరు 18: వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ శివారులో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల భవనాన్ని గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులు, వైద్యులతో కలిసి బుధవారం పరిశీలించారు. వైద్య కళాశాల భవనంలో ఏర్పాట్లను, వివిధ విభాగాలకు చెందిన గదులను వారు పరిశీలించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద అధికారులకు సూచించారు. మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం 50మంది ఎంబీబీఎస్ విద్యార్థులు చేరడానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనుమతిచ్చింది. ఇప్పటి వరకు 50 మందిలో ఏడుగురు నాన్ లోకల్ విద్యార్థులకు అడ్మిషన్లు పొందే అవకాశం కల్పించగా, నాన్ లోకల్‌కు చెందిన ఒక విద్యార్థి మాత్రమే అడ్మిషన్ పొందారు. మరో ఆరుగురు నాన్ లోకల్, 43 మంది లోకల్ విద్యార్థులు అడ్మిషన్లు పొందాల్సి ఉంది. ఈనెల చివరి వరకు అడ్మిషన్లు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

జర్నలిస్టు హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్‌గా వల్లాల రమణ



బాలసముద్రం, సెప్టెంబరు 18: జర్నలిస్టు హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్‌గా వల్లాల రమణను బుధవారం ఐజేయూ అనుబంధ సంఘం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ప్రకటించారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన వల్లాల రమణ.. మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రమణ పని చేశారు. ప్రస్తుతం రమణ మన తెలంగాణ దిన పత్రికా ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగుతున్నారు. కాగా, తనను రాష్ట్ర కన్వీనర్‌గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ నాయకులకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని పేర్కొన్నారు. యూనియన్ నాయకుల సహకారంతో జర్నలిస్టుల హౌసింగ్ సంక్షేమానికి పాటుపడుతానని అన్నారు. కాగా, ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన రమణకు వివిధ సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంట్రాక్టు అధ్యాపకులపై ఇన్‌చార్జ్ వీసీ కరుణ సీరియస్

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 18: కేయూ తెలుగు విభాగంలో ఆర్ట్స్ డీన్, విభాగాధిపతి ప్రొఫెసర్ ఏటూరు జ్యోతిని అవమానకరంగా మాట్లాడటంతో పాటు మానసికంగా ఇబ్బందులకు గురిచేసిన తెలుగు విభాగం కాంట్రాక్టు అధ్యాపకుడు కర్రె సదాశివ్‌తో పాటు మరో కాంట్రాక్టు అధ్యాపకుడిపై కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రొఫెసర్ జ్యోతి ఫిర్యాదు మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ కాంట్రాక్టు అధ్యాపకుల సస్పెన్షన్‌కే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా, సదరు కాంట్రాక్టు అధ్యాపకులు ప్రొఫెసర్ ఏటూరు జ్యోతికి క్షమాపణలు చెప్పడంతో పాటు మరోసారి ఎలాంటి తప్పిదాలకు పాల్పడమని లేఖ రాసిచ్చారు.

జర్మనీలో ఉద్యోగాలకు దరఖాస్తులు

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 18: జర్మనీ దేశంలో వివిధ రంగాల్లోని ఉద్యోగాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఎప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెని లిమిటెడ్ (టామ్‌కాం) ఆధ్వర్యంలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. లాజిస్టిక్స్ టెక్నికల్, హాస్పిటాలిటీ, ఫుడ్ టెక్నాలజీ తదితర రంగాల్లో ఉద్యోగాల ఉన్నాయని, 28 సంవత్సరాల వయస్సులోపు గల వారు టామ్‌కామ్ వెబ్‌పోర్టల్ లేదా యాప్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అన్ని వివరాల కోసం టామ్‌కామ్ వెబ్‌పోర్టల్‌ను లేదా 8125251408/9100798204లో సంప్రదించాలని సూచించారు.

చరిత్ర ఘనం.. శిథిల జ్ఞాపకం..

ములుగు మండలం కొత్తూరు దేవునిగుట్టపై పురాతన ఆలయం

1500ఏళ్లనాటిదిగా భావిస్తున్న పురావస్తు పరిశోధకులు

'ఫారెస్టు' టూరిజానికి మొదటి అడుగు

రాళ్లతో మెట్ల మార్గాన్ని నిర్మిస్తున్న అటవీశాఖ

ట్రెక్కింగ్, క్యాంప్ ఫైర్ నిర్వహణకు సన్నాహాలు



ఆలయాన్ని పరిశీలిస్తున్న జర్మనీ పరిశోధకురాలు కొరీనా (ఫైల్)

ములుగు, సెప్టెంబరు 18: ములుగు అభయారణ్య గర్భం వందల ఏళ్ల చరిత్రను పదిలంగా దాచుకుంది. ఎక్కడ తడిమి చూసినా.. తవ్వి శోధించినా అడుగడుగునా విస్తుగొలిపే వింతలు, విశేషాలే కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపుతో కీర్తిపొందిన రామప్ప దేవాలయం కంటే పురాతనమైన చరిత్ర సాక్ష్యాలు అనేకం శిథిల జ్ఞాపకాలుగా ఉన్నాయి. తాడ్వాయి మండలంలోని దామెరవాయి, మంగపేట మండలంలోని మల్లూరు అడవుల్లో వెలుగుచూసిన డోల్మన్ సమాధులు ఆదిమ మానవుడి ఆనవాళ్లకు దారి చూపిస్తాయి. ఇదే తరహాలో అత్యంత విశిష్టమైన రాతి నిర్మాణమొకటి ములుగు మండలం కొత్తూరు సమీపంలోని దేవునిగుట్టపై ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన కంబోడియాలోని ఆంగ్‌కోర్ వాట్ నిర్మాణ శైలిలో ఉండే ఈ ఆలయం ప్రస్తుతం శిథిలావస్థలో దర్శనమిస్తోంది. నాలుగు దశాబ్దాలుగా ఈ కట్టడంపై విస్తృత పరిశోధనలు జరుగుతుండగా పరిరక్షణ, పునరుద్ధరణకు అడుగులు ముందుకు సాగడంలేదు. తాజాగా అటవీశాఖ ఆధ్వర్యంలో గుట్టపైకి మెట్ల మార్గాన్ని నిర్మిస్తుండటం ఈ ఆలయ మనుగడపై ఆశలు పెంచుతోంది.

ఆరో శతాబ్దం నాటి నిర్మాణం..

ములుగు జిల్లాకేంద్రానికి 18కిలోమీటర్ల దూరంలోని కొత్తూరు గ్రామ శివారులోగల దేవునిగుట్టపై ఈ రాతి నిర్మాణం ఉంది. వందేళ్లక్రితమే ఈ ఆలయం వెలుగులోకి వచ్చినా చుట్టూ ఉన్న దట్టమైన అడవిలో క్రూరమృగాల సంచారం ఎక్కువగా ఉండటంతో ప్రజలెవరూ అటువైపునకు వెళ్లేవారు కాదు. అయితే గత మూడు దశాబ్దాలుగా దీనిపై విస్తృత చర్చ జరుగుతోంది. గత పదేళ్ల కాలంలో దేశ విదేశాలకు చెందిన పురావస్తు, చరిత్ర పరిశోధకులు వచ్చివెళ్లారు. చూసిన వారంతా ఒకింత సంభ్రమాశ్చర్యానికి లోనయ్యారు. ఆంగ్‌కోర్ వాట్ ఆలయం నమూనాలో ఉండటాన్ని గుర్తించి.. 6, 7శతాబ్దాల కాలంలో నిర్మించి ఉంటారని, విష్ణుకుండినుల కాలంలోని శైలిని పోలి ఉందని అభిప్రాయపడ్డారు. దక్షిణ ఆసియాలోని పురాతన కట్టడాలపై పరిశోధన చేస్తున్న బ్రిటన్‌కు చెందిన చరిత్రకారుడు ఆడమ్ హార్డీ, జర్మనీకి చెందిన కొరీనా, ఇటలీకి చెందిన ఆండ్రీతోపాటు దేశీయ పరిశోధకులు అనేకమంది దేవునిగుట్ట ఆలయాన్ని సందర్శించి చరిత్ర లోతుల్లో అన్వేషించారు. యావత్ భారత దేశంలోనే ఇలాంటి నిర్మాణం ఎక్కడాలేదని తేల్చిచెప్పారు. ఫొటోలు, వీడియోలు తీసుకొని వెళ్లి ఇంకా అధ్యయనం జరుపుతూనే ఉన్నారు.



స్థానికులతో కలిసి ఆలయాన్ని సందర్శించిన బ్రిటన్‌కు చెందిన చరిత్రకారుడు ఆడమ్ హార్డీ

శిథిలావస్థలో ఆలయం

దేవునిగుట్ట ఆలయం నిర్మాణం చూడగానే మనసును కట్టి పడేస్తుంది. ఆ శైలి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతోంది. 30మీటర్ల ఎత్తులో ఉండే ఈ ఆలయం రాతి ఇటుకలను పేర్చినట్లు కనిపిస్తుంది. శైవం, వైష్ణవం కలబోతగా శిల్పాకృతులున్నాయి. తాండవం చేస్తున్నట్లుగా పరమశివుడు, నిలువెత్తు విష్ణుమూర్తి, దేవతల ఆకృతులు కనిపిస్తాయి. అనేక రాళ్లపై దేవతామూర్తుల రూపాన్ని చెక్కి వరుసక్రమంలో పేర్చిన తీరు ఆనాటి మేధస్సుకు అద్దం పడుతోంది. కాలక్రమంలో ఆలయం శిథిలావస్థకు చేరగా.. గోపురం పైభాగం ధ్వంసమై వర్షపునీరు లోపలికి చేరుతోంది. చెట్లు పెరగడం, తీగలు అల్లుకోవడంతో రాళ్లమధ్య పగుళ్లు వచ్చాయి. 60 నుంచి 70ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రహరీ ధ్వంసమైంది. ఆలయానికి వెళ్లే మార్గంలో గండశిలపై ఉన్న కోనేరు కాలాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ నీటితో నిండి ఉంటుంది. ఇదిలా ఉంటే గుప్తనిధుల కోసం ఇక్కడ అన్వేషణ సాగుతోంది. గతంలో అనేక మంది రహస్యంగా తవ్వకాలు జరిపినట్టు స్థానికులు చెబుతారు. అయితే ఇటీవల ఆలయానికి సందర్శకులు వస్తుండటం, జనసంచారం పెరుగుతుండటంతో కొంతమేరకు తగ్గుముఖం పట్టినట్టు స్పష్టమవుతోంది.

సంరక్షిస్తున్న స్థానికులు

కొత్తూరు గ్రామస్థుల ఆరాధ్య దైవమైన లక్ష్మీనర్సింహ స్వామి తమను ప్రకృతి విపత్తులు, వైపరీత్యాల నుంచి కాపాడుతున్నాడని నమ్ముతున్నారు. దేవునిగుట్టపై సాక్షాత్తు నర్సింహస్వామియే కొలువున్నాడనే విశ్వాసంతో వారు 2012లో దేవుని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకొని ఏటా హోలీ సమ యంలో వేడుకలు జరుపుతూ లక్ష్మీనర్సింహస్వామికి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి దేవున్ని దర్శించుకుంటారు. ఈక్రమంలో భక్తులు వింత ఆచారాన్ని పాటిస్తున్నారు. వర్షాలు కురవాలని, అంటువ్యాధులు దూరం కావాలని వేడుకుంటూ వరదపాశం వేడుక నిర్వహిస్తున్నారు. బెల్లం, బియ్యం, పాలతో వండిన పరమాన్నాన్ని ఆలయం ఎదుట బండరాయిపై పోసి నాకుతారు. ఇలా ఇన్నేళ్లుగా కొత్తూరువాసులు ఈ పురాతన కట్టడాన్ని సంరక్షిస్తున్నారు. గుడి వద్దకు వెళ్లాలంటే కాలినడకన దట్టమైన తుప్పలు, చెట్లను దాటాలి. ప్రతీ ఏటా ఉత్సవాల సమయంలో అప్పటికప్పుడు ముళ్లపొదలు, తుప్పలను కొంతమేరకు తొలగించి తాత్కాలిక దారిని ఏర్పాటు చేసుకుంటారు.

రూ.10లక్షలతో మెట్లు, బెంచీలు..

ఆలయ పునరుద్ధరణ కోసం రెండేళ్ల క్రితం అప్పటి కలెక్టర్ కృష్ణఆదిత్య రూ.1.80కోట్లను కేటాయించారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్టు, తెలంగాణ పురావస్తు శాఖ సంయుక్త పర్యవేక్షణలో పనులు చేయాలని నిర్ణయించారు. అయితే ఆ ప్రయత్నం టెండర్ల దశలోనే నిలిచిపోయింది. తాజాగా జిల్లా అటవీశాఖ అడుగు ముందుకు వేసింది. బొగత, లక్నవరం, తరహాలో దేవునిగుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించింది. దారి, సదుపాయాల కల్పనకోసం రూ.10లక్షల వ్యయంతో పనులు మొదలుపెట్టారు. 2కిలోమీటర్ల మేర మెట్ల మార్గాన్ని నిర్మిస్తున్నారు. స్థానికంగా లభించే రాళ్లతోనే మెట్లను కడుతున్నారు. గుట్టపై పగోడాలు, సందర్శకులు సేదతీరేందుకు బెంచీలను ఏర్పాటు చేయనున్నట్టు ములుగు ఫారెస్టు రేంజ్ అధికారి శంకర్ తెలిపారు. వారాంతాల్లో ట్రెక్కింగ్, క్యాంప్ ఫైర్, తదితర సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. దేవునిగుట్ట విశేషాలను పర్యాటకులకు తెలిపేందుకు గైడ్‌ను నియమిస్తామని తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత నిర్ణీత టిక్కెట్ ధరతో సందర్శనకు అనుమతించనున్నట్టు పేర్కొన్నారు.



మెట్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

ఆంధ్రజ్యోతి WARANGAL CITY 8
వరంగల్ సిటీ
● వరంగల్ ● ఖిలావరంగల్
గురువారం 19 సెప్టెంబరు 2024



20 మందికి జరిమానా

మట్టెవాడ, సెప్టెంబరు 18 : మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో 20 మందికి జరిమానా, ఒక వాహనదారుడికి జైలుశిక్షను బుధవారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన వారికి రూ.30,700 జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి రూ.7,300 జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వరంగల్ సిటీ, సెప్టెంబరు 18 : నగరంలోని 14వ డివిజన్ ఏనుమాములలో ఇటీవల పెనుకుల రాజు- స్రవంతి దంపతుల కుమార్తె రిత్విక(4) వేడినీరు పడి మృతి చెందింది. కాగా, బుధవారం రిత్విక చిత్రపటానికి నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ సౌరం అభిలాష్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారికి 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థికసాయం అందించారు. నాయకులు సౌరం చిన్నయ్య, సౌరం మాణిక్యం, లాజర్, ప్రభాకర్, అభిషేక్, విజయ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



రంగశాయిపేట జంక్షన్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

శంభునిపేట, సెప్టెంబరు 18: ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆటో యూనియన్ జిల్లా నాయకుడు ఎమ్డీ. అక్బర్ ప్రభుత్వాన్ని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించనున్న ఆటో, క్యాబ్ డ్రైవర్స్ రాష్ట్ర మూడవ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం నగరంలోని రంగశాయిపేట జంక్షన్‌లో ఏఐటీయూసీ నాయకులతో కలిసి ఆటో యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలన్నారు. ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ, ప్రజా సంఘాల నాయకులు గన్నారపు రమేష్, వనస ప్రసాద్, రత్నాకర్, సురేష్, శివ, రాము, రంజిత్, నవీన్, సర్వర్, రామ్, ప్రనవ్ తదితరులు పాల్గొన్నారు.

28న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

కాశిబుగ్గ, సెప్టెంబరు 18: ఈనెల 28న జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సత్యవాణి తెలిపారు. 26న ఏవీవీ జూనియర్ కళాశాలలో సైన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ యువజనోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా స్థాయి యువ కళాకారులకు వివిధ రంగాల్లో పోటీలు, జాతీయ స్థాయికి ఎంపిక నిర్వహణ 28న పోతన విజ్ఞానపీఠం ఆడిటోరియంలో ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15-20ఏళ్ల లోపు వారు పోటీల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించనున్నట్లు తెలిపారు. అక్కడ ప్రతిభ చూపిన వారు జాతీయ స్థాయికి ఎంపికవుతారని తెలిపారు. జానపద నృత్యం, జానపద గీతాలు సింగిల్‌గా, గ్రూపులుగా పోటీలు జరగనున్నట్లు వివరించారు. కవిత్వం, వ్యాసరచన, పోస్టర్ మేకింగ్, వక్తృత్వ పోటీలు జరగనున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి

కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణసురేష్

ఖిలావరంగల్, సెప్టెంబరు 18: చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కార్పొరేటర్ వెల్పుగొండ సువర్ణసురేష్ అన్నారు. బుధవారం 37వ డివిజన్ తూర్పుకోటలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తీగల కళ్యాణి అధ్యక్షతన పోషకమాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటలు, పాటలు, చదువు నేర్పిస్తున్నారన్నారు.

డివిజన్‌లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు రమ, ఏఎన్ఎం రాణి, రాజమణి, ఆశా వర్కర్ కవిత, రజిత, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

ఏసీపీ భోజరాజు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఏసీపీ భోజరాజు

మట్టెవాడ, సెప్టెంబరు 18: వరంగల్ కమిషనరేట్ క్రైం ఏసీపీగా ఎం.భోజరాజు బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. 1995 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన భోజరాజు గతంలో వరంగల్ ట్రాఫిక్ ఏసీపీగా, ఖమ్మం క్రైం ఏసీపీగా పనిచేశారు. ఇటీవల వరంగల్ కమిషనరేట్‌కు బదిలీపై వచ్చారు. కాగా, బుధవారం రాత్రి మట్టెవాడలోని వరంగల్ క్రైం ఏసీపీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

40వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్
- బల్దియా కార్యాలయం ఎదుట ధర్నా



ప్రజా నిరసన దీక్షను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 18 : ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బల్దియా అధికారుల నిర్లక్ష్యంతోపాటు మేయర్ గుండు సుధారాణి పక్షపాత వైఖరి అవలంబిస్తోందని మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆరోపించారు. బుధవారం వరంగల్ బల్దియా కార్యాలయం ఎదుట 40వ డివిజన్ కార్పొరేటర్‌తో పాటు డివిజన్ ప్రజలు చేస్తున్న ప్రజా నిరసన దీక్షను సందర్శించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 40వ డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించక పోవడం తో పాటు అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడు తూ.. ప్రజల సమస్యల కోసం తన మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందన్నారు. బల్దియా డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత మేయర్‌పై ఉందన్నారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై మేయర్, కమిషనర్‌కు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా బుట్ట దాఖలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కమిషనర్‌కు 13 డిమాండ్లతో కూడిన వినతి సమర్పించినా పట్టించుకోలేదని అన్నారు. కాగా, ఈ దీక్షకు పలువురు ప్రజాప్రతినిధులు హాజరై సంఘీభావం తెలిపారు.

సంఘీ భావం తెలిపిన వారిలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, అవాల రాధికరెడ్డి, గుగులోతు దివ్యరాణి, సీపీఎం నాయకుడు సింగారపు బాబు, బీజేపీ నాయకులు ఎడ్ల అశోక్‌రెడ్డి, పుల్లారావు, వెంకట్ గౌడ్, ఆకుతోట రాజు, పూజారి విజయ్, వనం కుమార్, గౌతం, యాకయ్య, కుమారస్వామి, రాజేశ్వర్, రాజన్‌బాబు, మంద నవీన్‌లు ఉన్నారు.

వినియోగదారుల కోసం ఎన్పీడీసీఎల్ యాప్

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 18: వినియోగదారులకు మరింత చేరువయ్యే విధంగా 19 ఫీచర్లతో టీజీ ఎన్పీడీసీఎల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని వరంగల్ ఎస్ఈ పి.మధుసూదన్‌రావు తెలిపారు. ప్రతీ సమస్యకు ఒక ఫీచర్‌ను యాప్‌లో పొందుపరిచామన్నారు. వాటిలో 1. రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్, 2. కన్స్యూమర్ గ్రీవెన్స్, 3. సెల్ఫ్ రీడింగ్, 4.పే బిల్స్ 5. బిల్ హిస్టరీ, 6. ఆన్‌లైన్ పేమెంట్ హిస్టరీ, 7. లింక్ ఆధార్ అండ్ మొబైల్, 8. డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్ 9. కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి, 10. పేరు, లోడ్ మార్పు గురించి, 11. విద్యుత్ వాడకం గైడ్‌లైన్స్ 12. టారిఫ్ వివరాలు, 13. ఎనర్జీ సేవింగ్ టిప్స్, 14. సేఫ్టీ టిప్స్, 15.ఫీడ్ బ్యాక్, 16. మై అకౌంట్, 17. వినియోగదారుల బిల్లు సమాచారం, 18. వినియోగదారుల పరిధిలోని అధికారుల వివరాలు, 19. కాంటాక్ట్ విద్యుత్ శాఖ అనే 19 ఫీచర్లతో యాప్ పనిచేస్తుందన్నారు. ప్రతీ ఒక్క వినియోగదారుడు టీజీ ఎన్పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని విద్యుత్ శాఖ సేవలను పొందాలన్నారు మరింత నాణ్యమైన సేవలు అందుకునేందుకు విద్యుత్ సంస్థకు వినియోగదారులు సహకరించాలన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల



ఏసీరెడ్డినగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న రత్నమాల, మహిళలు

ఖిలావరంగల్, సెప్టెంబరు 18: అయోధ్యలో యువతిపై సామూహిక అత్యాచారం జరిపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏసీరెడ్డినగర్‌లో రంగరాజ విజయ అధ్యక్షతన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ప్రధామంత్రి నరేంద్రమోదీ ప్రతిష్ఠించిన అయోధ్య రాముడి గుడిలోనే యువతిపై అత్యాచారానికి పాల్పడిన దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయోధ్య జిల్లాలో డిగ్రీ చదువుతూ ఆర్థిక అవసరాల నిమిత్తం కుటుంబానికి ఆసరాగా రామాలయంలో పారిశుధ్య సిబ్బందిగా పనిచేస్తున్న యువతిపై దుండగులు అత్యారానికి పాల్పడ్డారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. బాధితురాలి పిటిషన్‌పై స్పందించకుండా కనీస చర్యలు చేపట్టని పోలీసులను సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు నల్ల రేణుక, బాషుపాక సంగీత, రాజక్క, స్వప్న, భాగ్యలక్ష్మి, ఆరూరి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

యువజ్యోతి సంఘంపై దాడి

కాశిబుగ్గ, సెప్టెంబరు 18: కాశిబుగ్గలోని యువజ్యోతి పరపతి సంఘం కార్యాలయంపై బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యకులు దాడి చేశారు. సంఘంలో నవరాత్రి వేడుకలను ముగించి మంగళవారం రాత్రి నిమజ్జనం చేశారు. అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం తెల్లవారేసరికి వేడెక్కింది. సౌండ్ బాక్స్ పగలగొట్టి ఉండటం, బ్యానర్ చింపేసి గుర్తుతెలియని వ్యక్తులు చిందర వందర చేయడంతో సంఘం ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ సందర్శించి సంఘ సభ్యులకు అండగా నిలిచారు.

బాధిత కుటుంబానికి 'కొండా' ఆర్థిక సాయం

కాశిబుగ్గ, సెప్టెంబరు 18: నగరంలోని గాంధీనగర్‌కు చెందిన విజయ్‌కుమార్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. పేద కుటుంబానికి చెందిన ఆయన మరణవార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించారు. 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన నేతలు



టీపీసీసీ చీఫ్‌కు బుద్ధుడి విగ్రహాన్ని అందజేస్తున్న ప్రకాశ్‌రావు

మట్టెవాడ, సెప్టెంబరు 18: పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా వరంగల్ నగరానికి బుధ వారం విచ్చేసిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు, శాప్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు బుద్ధుడి విగ్రహాన్ని అందజేశారు.

- శంభునిపేట: 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మస్వామిగౌడ్ మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పోశాల పద్మ గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలి పనిచేశారు. అప్పటి నుంచే మహేష్‌కుమార్ గౌడ్‌తో పద్మస్వామిగౌడ్‌కు సాన్నిహిత్యం ఉంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్‌ను సత్కరించారు.
- కాశిబుగ్గ: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు నగరంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ మాజీ కార్యదర్శి మహమ్మద్ ఆయూబ్, గోపాల నవీన్‌రాజ్, వై సత్య నారాయణ తదితరులు టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో ఉన్నారు.

ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

(5వ పేజీ తరువాయి)

గ్రామ పంచా యతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబి తా రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఓటరుజాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 13న ముసాయిదా ప్రచురించడం జరిగిందన్నారు. జాబితాపై ఈనెల 21 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీన వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యులందరికీ ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన ప్రక్రి యతోపాటు మ్యాపింగ్‌ను నూరు శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ గుండు చందన

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

శంభునిపేట, సెప్టెంబరు 18: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్ అన్నారు. నగరంలోని 42వ డివిజన్ గవిచర్ల క్రాస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన వారాహి ఫుడ్ హోమ్స్ (మహిళా శక్తి క్యాంటీన్)ను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. రంగశాయిపేటకు చెందిన సమాఖ్య గ్రూపు సభ్యుల్లో 8 మంది మహిళలు కలిసి మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మాజీ కార్పొరేటర్ కేడల పద్మజనార్దన్ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసిన సమాఖ్య సభ్యులైన బండారి శ్రీకళ, కొలిపాక సంధ్యారాణి, మిణుమూరి నాగమణి, రాచమల్ల అనిత, కైరంకొండ మహేశ్వరి, బుర్ర స్వప్న, శేషాద్రి సునిత, అన్నపూర్ణలను సత్కరించారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు ప్రవీణ్, రమేష్, రాజేందర్, బుర్ర మధు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

కరీమాబాద్, సెప్టెంబరు 18: రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. బుధవారం వరంగల్ ఉర్సుగుట్ట వద్ద గల ఎంజేపీ గురుకుల పాఠశాలలో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ రాష్ట్రంలో 600లకు పైగా పాఠశాలలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, వాటన్నింటికి అధునాతన వసతులతో కూడిన స్వంత భవనాలను నిర్మించాలన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు ప్రతీ నెల ప్యారిటీ స్కేల్ అమలు చేసి ఒకటో తారీఖునే వేతనాలు అందజేయాలన్నారు. సిబ్బందికి హెల్త్ కార్డులు, నర్సులకు పదోన్నతులు కల్పించాలన్నారు. టీచర్లను కేర్ టేకర్ బాధ్యతల నుంచి తొలగించి డిప్యూటీ వార్డెన్‌లను నియమించాలన్నారు. గురుకుల జాక్‌తో కలిసి సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ఎంజేపీ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివిన్‌స్టన్, యూటీఎఫ్ నాయకులు కుమార్, సుజన్‌ప్రసాద్‌రావు, రవూఫ్, శ్రీనివాస్, సురేష్‌కుమార్, మాధవి, స్రవంతి, సతీష్, అశోక్, గణేష్ పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఈ పాలసీ ఆవిష్కరణలో రవీందర్‌రెడ్డి

పత్తి పరిశ్రమ సమస్యలపై సీఎంకు వినతి

వరంగల్ వ్యవసాయం, సెప్టెంబరు 18: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా(ఎంఎస్‌ఎంఈ) పరిశ్రమల స్థాపన అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇండస్ట్రియల్ పాలసీని బుధ వారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్క రించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సమాచార, సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం ఆహ్వానం మేరకు తెలంగాణ కాటన్ ఇండస్ట్రీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పత్తి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మెమోరాండం ద్వారా విన్నవించారు. అదేవిధంగా వరంగల్ రెండవ రాజధాని స్థాయిలో అభివృద్ధి చేయాలని సీఎంను కోరారు.

ఘనంగా విశ్వకర్మ పూజ

మట్టెవాడ, సెప్టెంబరు 18: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని వరంగల్ విశ్వకర్మ వీధిలో విశ్వకర్మ విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమం బుధవారం జరిగింది. స్వపన్ గోరి, సోమరాణి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు.

విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయాలి

శంభునిపేట, సెప్టెంబరు 18: విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయాలని షిరిడీ సాయి సేవా ట్రస్టు ప్రతినిధులు లలిత, వాసంతి అన్నారు. నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం రూ.13వేల విలువైన ఆట వస్తువులను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో భిన్నమైన నైపుణ్యాలు కలిగిన విద్యార్థులు ఉంటారని, వారిని గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. అందులో భాగంగానే తమ ట్రస్టు ద్వారా విద్యార్థులకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్ఎం అశోక్, మాధవి, వీరాచారి, ప్రవీణ్, సునీల్, మాధవి, ఉషారాణి పాల్గొన్నారు.

భద్రకాళిని దర్శించుకున్న ఎంపీ రఘునందన్‌రావు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 18: వరంగల్ నగరంలోని చారిత్రక భద్రకాళి అమ్మవారిని మెదక్ బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఎం.రఘునందన్‌రావు బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ రఘునందన్‌రావుకు ఆలయ ఈవో శేష భారతి, అర్చకులు భద్రకాళి శేషు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ స్నపన మండపంలో ఎంపీకి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, కుసుమ సతీష్, రత్నం సతీషా, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 18: భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు టెండర్లు నిర్వహించడం అన్యాయమన్నారు. ప్రజాపాలన అందజేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నిధులు దుర్వినియోగం కాకుండా అడ్వైజరీ కమిటీని నియమించి సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సత్యశారదకు అందజేశారు. కార్యక్రమంలో టీఎస్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి కుసుమ శ్యాంసుందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సాగర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఏఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బైరబోయిన ఐలయ్య, జి.ఓదెలు, రమేశ్, రఘుపతి, స్వప్న, రమేశ్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ఎంపీ రఘునందన్‌రావు



చింతల్‌లో యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ రఘునందర్‌రావు

మిల్స్‌కాలనీ, సెప్టెంబరు 18: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం వరంగల్ నగరానికి వచ్చిన మెదక్ ఎంపీ, బీజేపీ నాయకులు మాధవనేని రఘునందన్‌రావు బిజీబిజీగా గడిపారు. తొలుత ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం నగరంలోని పలువురు విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, వైద్య ప్రముఖులు, సంఘ పెద్దలు, ప్రముఖులను కలిశారు. ఈ సందర్భంగా శివనగర్‌లోని 34, 35 డివిజన్లు, 36వ డివిజన్ చింతల్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజల నుంచి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్, నాయకులు శ్యాంసుందర్, హరిశంకర్, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- ఖిలావరంగల్ : వరంగల్ పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ విశేష్ సంపర్క్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు 18వ డివిజన్ చెన్నారెడ్డికాలనీ, లేబర్‌కాలనీలో డివిజన్ అధ్యక్షుడు బొడ్డు రాకేష్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టారు. చెన్నారెడ్డికాలనీలో యువకులు పొలెపాక రాజు ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్‌రావు ఇంటింటికి వెళ్ళి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను స్వయంగా చేపట్టారు. పెద్ద ఎత్తున యువకులు బీజేపీ పార్టీలో చేరారు. ముందుగా బీఆర్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొలెపాక మార్టిన్ లూథర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, కుసుమ సతీష్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.
- శంభునిపేట: వరంగల్ పర్యటనకు వచ్చిన ఎంపీ రఘునందన్‌రావును బీజేపీ జిల్లా నాయకుడు కర్నె రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. తూర్పులో కాషాయ జెండా ఎగురవేయటానికి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, అందుకు కార్యకర్తలను సిద్ధం చేయాలని రఘునందన్‌రావు ఈ సందర్భంగా జిల్లా నాయకులతో పాటు కర్నె రవీందర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఎడ్ల అశోక్‌రెడ్డి, కుసుమ సతీష్, వన్నాల వెంకట రమణ, కర్నె వాసుదేవ్, మోహనాచారి, దూడ పరమేష్, తాళ్ళపల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ Wanted Academic Incharge, Physical Science Teacher and Ayas. Saketha High School, Bheemaram. Cell: 7207211007, 9246417889.
AJW-199194

TO-LET
★ For Offices, INSTITUTIONS, Opp : Life Line Hospital, Hanumakonda. Contact : 9246895797, 9849934404
AJW-199304

WANTED
★ Ward Boys and Arogyasri Assistant Operator 11am to 8pm Balaji Hospital, Opp RamLaxm Theatre, S.V.N. Road, Warangal. Cell: 9849070601, 99700334443, 8328267339
AJW-17179

కమర్షియల్ షట్టర్స్ సేల్ / రెంట్
★ WGL-JPN రోడ్డు మహబూబియా స్కూలు ఎదురుగా శ్రీసాయి ప్లాజా (కోటక్ బ్యాంక్)లో 1st & 3rd ఫ్లోర్ యందు కమర్షియల్ షట్టర్స్ అమ్మకం లేదా కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9393223360
AJW-0430

WANTED HOSPITAL STAFF
★ LAB TECHNICIANS-BOYS ★ PHARMACY BOYS (మందుల షాపు) ★ OT BOYS కావలెను. సం॥ప్ర॥ GUARDIAN HOSPITAL, MULUGUL'X' ROAD, WARANGAL. 12 TO 2 PM.
AJW-0426

అందుబాటులో పిల్లల డాక్టర్
★ డా॥ రవీంద్రబాబు పిల్లల వైద్య నిపుణులు, బేబీస్ లైఫ్ హాస్పిటల్ బస్టాండ్ దగ్గర. ప్రతిరోజు ఉ॥10-00 నుండి రాత్రి 9-00 వరకు చూడబడును. సం॥ప్ర॥ 9032753764
AJW-199305

WANTED
★ నైట్ డ్యూటీ పని చేయుటకు స్వీపర్లు/ఆయాలు కావలెను. బేబీస్ లైఫ్ హాస్పిటల్, రోడ్ నెం.1, కాకాజీ కాలని, హన్మకొండ. సం॥ప్ర॥ 9989510003
AJW-199306

అడ్మిషన్లకై సంప్రదించండి
★ నర్సింగ్ స్త్రీలు/పురుషులు, మెడికల్ ల్యాబ్ ఆపరేషన్ థియేటర్ (D.M.L.T) అనస్థీషియా ఆప్తాల్మిక్ రేడియో గ్రఫీ అడ్మిషన్లకై సంప్రదించండి. సం॥ప్ర॥ 9177631014.
AJW-199311

WANTED
★ మా హోటల్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. భార్యాభర్తలకు అవకాశం కలదు. జీతం: 14000 ఇవ్వబడును (Food & Accommodation) సం॥ప్ర॥ 9703455400
AJW-199195

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్ వైజర్స్ అర్జెంటుగా కావలెను జీతం.12,000-14,000. సం॥ప్ర॥ 9000463426.
AJW-199302

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారువితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

3+2 స్కీం కలదు



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL గురువారం 19 సెప్టెంబరు 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ

'సాంకేతిక సమస్యలతో అందని రుణమాఫీ'

పర్వతగిరి, సెప్టెంబరు 18: అర్హులైన కొందరు రైతులకు సాంకేతిక సమస్యల కారణంగా రుణమాఫీ అందలేదని వారిని ప్రతిపక్ష నాయకులు ఆందోళనకు గురయ్యేలా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనీల్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లో మార్పులు, రేషన్ కార్డుల్లో తప్పులు, కొన్ని సాంకేతిక పరమైన సమస్యలతో రుణమాఫీ కాలేదని, ప్రభుత్వం వారి వివరాలన్నీ సరిచేసి ఖచ్చితంగా మాఫీ వర్తించేలా ఇప్పటికే చర్యలు చేపట్టిందని అన్నారు. కానీ, కొందరు ప్రతిపక్ష నాయకులు వారిని గందరగోళానికి గురిచేసేలా బ్యాంకులకు వెళ్లి అధికారులతో మాట్లాడి లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రుణమాఫీ పూర్తిచేయడంతో పాటు రైతు భరోసా కూడా ప్రభుత్వం త్వరలోనే అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు సునీల్‌రావు, రాంచందర్, సుధాకర్, సతీష్‌రావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పంటల క్షేత్ర సందర్శన



నర్సంపేట మండలంలో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

నర్సంపేట / నెక్కొండ / దుగ్గొండి / చెన్నారావుపేట, సెప్టెంబరు 18 : నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట మండలంలోని మహేశ్వరం, దుగ్గొండి మండలంలోని తొగర్రాయి, చెన్నారావుపేట మండలంలోని కోనాపురం, నెక్కొండ మండలంలోని దీక్షకుంట్ల, పనికర, పంజరపల్లి, గొల్లపల్లి గ్రామాల్లోని పత్తి, వరి, పసుపు, మిరప పంటలను బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖాధికారులు సందర్శించి పరిశీలించారు. పంటలకు సోకిన తెగుళ్ల నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు ప్రాంతీయ పరిశో ధనా కేంద్రం శాస్త్ర వేత్తలు డాక్టర్ నాగభూషణం, రాములు, ఓం ప్రకాశ్‌లు సూచించారు. పసుపులో దుంప ఈగ తెగులు ఆశించిందని నివారణకు కార్బోఫ్యు రాన్ 3జి గుళికలు 3కిలోలు 100 కిలోల వేపపిండిలో కలిపి చాళ్ళలో చల్లుకోవాలని రైతులకు సూచించారు. పత్తిపంటలో రసంపీల్చే తెగులు నివారణకు ఫ్రిపోనిల్, ఇమిడాక్లోపిడ్ 50 గ్రాములు ఎకరాకు పిచికారిచేయాలని, గులాబిరంగు తెగులు నివారణకు ప్రోఫినోఫాస్ 400 మి.లిఎకరాకు పిచికారి చేయాలని సూచిం చారు. మిరప పంటలో పోషకలోపం నివారణకు మలికె, లేదా 19-19-19 10 గ్రా ముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని, వరికి సోకిన ఆకునల్లి తెగులు నివారణకు స్పైరోమెసిఫెన్ 200మి.లీ ఎకరానికి పిచికారి చేయాలని సూ చించారు. కార్య క్రమంలో ఏడిఏ దామోదర్ దుగ్గొండి మండల వ్యవసాయ అధికారి మాధవి, చెన్నారావుపేట అధికారి గోపాల్‌రెడ్డి, నెక్కొండ మండల వ్యవసాయశాఖ అధికారి నాగరాజు, ఆయా మండలాల వ్యవసాయసాయ విస్తరణాధికారులు, ఏఈవోలు బి. వసంత, నవీన్, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 18 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులను స్మరిస్తూ ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నర్సంపేట పట్టణంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకుడు దివంగత మద్దికాయల ఓంకార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రదర్శన అనంతరం ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోనె కుమారస్వామిలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, దోపిడీ విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ఏకైక ప్రత్యామ్నాయమని, అందుకు నిదర్శనమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐ (యూ) నాయకులు వంగల రాగసుధ, రాజాసాహెబ్, రాజమౌళి, యాదగిరి, రమేష్, రవి, జమున తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సమాచారం యూడైస్‌లో అందించాలి

చెన్నారావుపేట, సెప్టెంబరు 18 : పాఠశాలలకు సంబంధించిన సమాచారం యూడైస్‌లో నింపాలని జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుధవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలకు సంబంధించిన వసతులు ఏ విధంగా ఉన్నాయి, ఏమిలేవు అనే సమాచారాన్ని అందించాలన్నారు. సమాచారాన్ని బట్టి నిధులు వస్తాయన్నారు. అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వేణుగోపాల్‌రావు, ఎంఈవో రత్నామాల, ఎంఎన్‌వో సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ బోధనతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు

గీసుగొండ, సెప్టెంబరు 18 : విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి తీర్చిదిద్దినప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు బుధవారం స్వాగతం పలికి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ కృషితోనే మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు జరిగినట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా రేషన్ బియ్యం దందా!

గ్రామాల్లో నూకల యంత్రాల ఏర్పాటు
ప్రజా పంపిణీపై కొరవడిన పర్యవేక్షణ
దందాను వదులుకోని అక్రమార్కులు

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 18 : జిల్లాలో రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతుంది. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామాల్లో కొంత మంది అక్రమార్కులు తమకున్న రాజకీయ, అధికార పలుకుబడితో రేషన్ బియ్యం దందాను యథేచ్ఛగా కొనసాగిస్తూ జేబులు నింపుకుంటున్నారు. సామాన్యుడి కడుపునింపడానికి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని లబ్దిదారులకు డబ్బుల ఆశ చూపి తక్కువ ధరతో కొనుగోలు చేసి అధిక ధరకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఎవరైనా ఫిర్యాదుచేస్తేనే దాడులు చేసి చేతులు దులుపుకుంటు న్న అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో రేషన్ బియ్యంతో ఎన్నిమార్లు పట్టుబడిన తమ దందాను వ్యాపారులు మళ్లీ కొనసాగిస్తూనే ఉన్నారు. లబ్దిదారులు సన్నబియ్యానికి అలవాటుపడి ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. దీంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడుతూ దందారాయుళ్ల జేబులు నింపుతున్నది.

నూకలుగా చేసి విక్రయాలు

రేషన్ బియ్యాన్ని నేరుగా విక్రయాలు జరిపితే పట్టుబడుతున్నామని భావించి దందారాయులు నూకలు మార్చుతున్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లోని రేషన్ దందాను కొనసాగిస్తున్న అక్రమార్కులు బియ్యాన్ని నూకలు మార్చేందుకు ప్రత్యేక యంత్రాలను ఏర్పాటు చేసుకొని దందాఎను గుట్టుగా కొనసాగిస్తున్నారు. కొంతమంది రైస్‌మిల్లరు, డీలర్లు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ దందాలో భాగస్వాములవుతున్నారు. మిల్లర్లు గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి సన్నబియ్యంగా మార్చడంగాని, అవసరాన్ని బట్టి నూకలుగా మార్చుతూ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.



నెక్కొండలో ఇటీవల పట్టుబడిన రేషన్ బియ్యం (ఫైల్)

సేకరణకు ప్రత్యేక టీంలు

బియ్యం దందారాయుళ్లు మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కొంత మందిని నియమించుకొని బియ్యం సేకరిస్తున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఆటో, డీసీఎం ఇతర వాహనాలు ఉన్న వ్యక్తులను టీంలో చేర్చుకొని లబ్దిదారుల నుండి కిలో రూ.10 నుంచి రూ.12వంతున బియ్యాన్ని సేకరిస్తున్నారు. వీరు తమ వాహనాల్లో నూకల మిల్లుల వద్దకు, రైస్‌మిల్లుల వద్దకు తీసుకెళ్లడం వారి బాధ్యత. మిల్లుల వద్దకు తీసుకొచ్చినందుకు వారికి కొంత కమీషన్ ఇస్తున్నారు. ఈ దందాలో కొంత మంది రైస్ మిల్లర్లు, డీలర్లు ఉన్నట్లు సమాచారం.

అవగాహన కల్పించడంలో విఫలం

రేషన్ పంపిణీ, సరఫరా, వినియోగంపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకుండాపోయింది. నింతరంగా తనిఖీలు చేయాల్సిన అధికారులు ఎవరైనాఫిర్యాదు చేస్తే దాడులుచేయడం, తూతూమంత్రంగా కేసులు నమోదు చేయడంతో దందాజోరుగా సాగుతున్నది.ప్రభుత్వం గత కొంత కాలంగా సరఫరా చేస్తున్న పోర్టి ఫైడ్ బియ్యంలో పోషకాలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలపై నిఘా పెడితే కొంత మేరకైనా బియ్యం దందాను అరికట్టే అవకాశం ఉంటుంది.

వీడీఏ జిల్లా అధ్యక్షురాలిగా శ్రీలక్ష్మి



ఖానాపురం, సెప్టెంబరు 18 : వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా ఖానాపురం మండల పశు వైద్యాధికారిణి శ్రీలక్ష్మి ఎన్నికైన ట్లు బుధవారం ఆమె తెలిపారు. మంగళవారం జిల్లాకేంద్రంలో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికల ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్‌లో మెజార్టీ ఓట్లను సాధించి జిల్లా అధ్యక్ష పదవీకి ఎన్నికైనట్లు తెలిపారు. వెటర్నరీ డాక్టర్స్ అసోసి యేషన్ ఎన్నికల్లో జిల్లాలోని వెటర్నరీ డాక్టర్లు పాల్గొని మహిళ డాక్టర్‌కు జిల్లా అధ్యక్షురాలిగా ఉమ్మడి జిల్లాలోనే మొదటి అవకాశం లభించడం ఎంతో సంతోషకరమని ఆమె తెలిపారు. ఎన్నికకు సహకరించి, గెలిపించిన వెటర్నరీ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ వైద్యుల హక్కుల సాధన కోసం పాటుపడుతూ, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు.

జెండా వందనంపై బహిరంగ చర్చకు సిద్ధమా



మాట్లాడుతున్న మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 18: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుతోపాటు కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం జరిగిన తప్పిదాన్ని ప్రజల ముందు ఒప్పుకునే ధైర్యం ఉందా అంటూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం రోజున జరిగిన తప్పిదాలపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్‌చేశారు. తప్పుచేసిన వారు ప్రజల ముందు ఒప్పుకుంటే ప్రజలు క్షమిస్తారని చెప్పారు. ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించే వారిని తగిన విధంగా శిక్షి స్తారని అన్నారు. తాము తప్పుచేస్తే వర్ధన్నపేటలోని అంబేద్కర్ విగ్రహం కాళ్లు పట్టుకొని క్షమాపణలు కోరతామని, లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు జాతీయ గీతాన్ని అవమానపర్చినందుకు ప్రజలను క్షమాపణలు కోరాలని అన్నారు. ఇదే విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. దేశంలో మోదీ పాలన అమోఘంగా ఉండడం వలన మరోసారి దేశ ప్రజలు అవకాశం కలిపించారని, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం, రాబోయో రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అమోదం పొందనున్నదని అన్నారు.

బుధరావుపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సునీత



ఖానాపురం, సెప్టెంబరు 18: మండలంలోని బుధరావుపేట ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పెర్క సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరు మోడల్‌స్కూల్ నుంచి బదిలీపై సునీత ఇక్కడకు వచ్చారు. ఇక్కడి పనిచేసిన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సదాకర్ చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్‌కు బదిలీపై వెళ్లారు. అదేవిధంగా నూతన ప్రిన్సిపాల్‌తో పాటు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థుల సహకారంతో పాఠశాలను ఫలితాల్లో ముందు వరసలో నిలుపుతానన్నారు.

కేంద్ర సహాయ మంత్రి దిష్టిబొమ్మ దహనం



దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, సెప్టెంబరు 18 : లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణదీప్ సింగ్ బిట్టు దిష్టిబొమ్మను దహనం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా తరలివచ్చి బీజేపీకి, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం బిట్టు దిష్టిబొమ్మను దహనం చేశారు. బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ గాంధీ కుటుంబం దేశసేవకి అంకితమైందన్నారు. ఎప్పుడైనా ఎక్కడై నా అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, గబ్బెట పెద్దబాబు, మచ్చ నిలయ, సుతారి యాదగిరి, తీగల సాయిలు, నర్సయ్య, వీరగోని రాజు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

దుగ్గొండి, సెప్టెంబరు 18 : మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పనులుచేసి అప్పులపాలయ్యారని తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ 12,000 మంది సర్పంచ్‌లు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభానికి గురువారం వస్తున్న మంత్రులను అడ్డుకొని నిరసన తెలుపుతామన్నారు.

రైతులను ముంచిన కాంగ్రెస్ సర్కార్



బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న ఎర్రబెల్లి

పర్వతగిరి, సెప్టెంబరు 18 : రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ సర్కార్ రైతులను నిండాముంచిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం పర్వతగిరి మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో రైతులకు జరిగిన రుణమాఫీపై మేనేజర్‌తో మాట్లాడారు. బ్యాంకు పరిధిలోని 600 మంది రైతులు రూ.6కోట్ల రుణాలు తీసుకుంటే, 200 మందికి రూ.1.30 కోట్ల మేర రుణమాఫీ జరిగిందని బ్యాంకు సిబ్బంది తెలిపారు. దీంతో కలెక్టర్‌కు ఫోన్ చేసి వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుబంధుకు రాంరాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను, ప్రజలను, సబ్బండ వర్గాలను మోసగిస్తున్నారన్నారు. కనీస అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అంధకా రంలోకి నెట్టివేస్తున్నారని దుయ్యబట్టారు. తాగునీరు, సాగునీరు లేకుండా తెలంగా ణను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కాని రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, కర్మిళ్ల మోహన్‌రావు, మాజీ సర్పంచులు చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, అమడగాని రాజు, బానోత్ వెంకన్న, నాయకులు గోనె సంపత్, రంగు కుమార్, మాధవరావు, చింతల శ్రీనివాస్, బరిగెల విజయ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

(5వ పేజీ తరువాయి)

గ్రామ పంచా యతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబి తా రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఓటరుజాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 13న ముసాయిదా ప్రచురించడం జరిగిందన్నారు. జాబితాపై ఈనెల 21 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీన వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యులందరికీ ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన ప్రక్రి యతోపాటు మ్యాపింగ్‌ను నూరు శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంతరాలు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నష్టం కలిగిస్తే బహిష్కరిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మాధవరెడ్డి

సంగెం, సెప్టెంబరు 18 : కాంగ్రెస్‌కు నష్టం కలిగిస్తే ఎంతటి వారినైనా సస్పెండ్ చేయడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామాల్లోని కార్యకర్తలు సహకారం అందించాలన్నారు. గ్రామాల్లో పార్టీలో విభేదాలు సృష్టిస్తూ పార్టీకి నష్టం కలిగించే వారిపై క్రమశిక్షణ కింద సస్పెండ్ చేస్తామని అన్నారు. పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తితే గ్రామ శాఖ ద్వారా మండల కమిటీ దృష్టికి తీసుకరావాలని చెప్పారు. కాట్రపల్లికి చెందిన లక్ష్మారెడ్డి, సంగెంకు చెందిన ఏలియాలు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం మూలంగా ఈ నెల 5న షోకాజు నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. మండల నాయకత్వాన్ని విమర్శించడంపై జిల్లా అధ్యక్షురాలికి ఫిర్యాదు చేయడంతో క్రమ శిక్షణ చర్యల కింద ఇద్దరిని పార్టీనుంచి సస్పెండ్‌చేసినట్లు వివరించారు. సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంటు మెట్టుపల్లి రమేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆగపాటి రాజు, కిసాన్ సెల్ నాయకుడు అచ్చ నాగరాజు, నాయకులు కిషోర్‌యాదవ్, కందకట్ల నరహరి, రామకృష్ణగౌడ్, వేంకటేశ్వర్లు, రవి, బిక్కిరెడ్డి సంధ్య, అప్పాల కవిత, గుండేటి రాజు, శ్రీకర్, సత్తయ్య, దేవేందర్, పులి సాంబయ్య పాల్గొన్నారు.


టీపీసీసీ చీఫ్‌ను కలిసేందుకు పోటీపడిన నేతలు



మహేష్‌కుమార్‌గౌడ్‌కు స్వాగతం పలుకుతున్న శ్రీనివాస్

గీసుగొండ, సెప్టెంబరు 18 : టీపీసీసీ అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టి తొలిసారిగా మండలంలోని ఊకల్ నాగసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసేందుకు పార్టీ నాయకులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహేష్ కుమార్‌తో పాటు మంత్రి పొన్నం ప్రభా కర్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యలను గజమాలతో ఘనంగా సన్మానించారు. కాగా, హైకోర్టు అడ్వకేట్ తీగెల రాజేష్‌గౌడ్ టీపీసీసీ చీఫ్‌ను ప్రత్యేక మాలతో సత్కరించారు. ధర్మారం వద్ద దూపాకి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్‌ను, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధులు చాడా కొమురా రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దౌడు భరత్, సునిల్, దాడి శివ, గోనె మల్లారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాపన్న విగ్రహం ఏర్పాటుకు విరాళం అందజేత



శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తున్న గౌడ కులస్థులు

రాయపర్తి, సెప్టెంబరు 18 : మండలంలోని మైలారం గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా విష్కరణ కోసం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ డెవలపర్స్ మేనే జింగ్ డైరెక్టర్ పరి పాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.3 లక్షల విరాళం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో గౌడ కులస్థులు శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందించా రు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కోల కొమురయ్య, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్, భైరి యాకన్న, కోలా అనిల్, కోల సంపత్, భైరి రమేష్, జనగాం శ్రీను, యాకయ్య పట్టపురం భిక్షపతి, కోల నాగరాజు పాల్గొన్నారు.

రంగాయ చెరువు మరమ్మతు పనులు ప్రారంభం

నల్లబెల్లి, సెప్టెంబరు 18: మండలంలోని రంగాయ చెరువు కాలువ మరమ్మతు పనులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ప్రారంభించారు. నల్లమాటు నుంచి మరుల వాడ కరుణికంకు వచ్చే కాలువ పిచ్చి మొక్క లతోనిండి అధ్వానంగాఉందని రైతులు తెలిపారు. ఈ కాలువల గురించి ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే జేసీబీతో కాలువ మరమ్మతు పనులు చేపించాలని మండల నాయకులకు తెలిపారు. అనంతరం నాయకులు, రైతులు జేసీబీతో కాలువలోని మట్టిని, చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కాలువ మరమ్మతు పనులు జరుగుతండడంతో రైతులు ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రైతులు చిట్యాల ఉపేందర్‌రెడ్డి, అజ్మీర తిరుపతినాయక్, వక్కల రమేష్, అజ్మీర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాపురం పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా

దుగ్గొండి, సెప్టెంబరు 18: ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వభావ స్వచ్ఛతా సంస్కార్ లో భాగంగా బుధవారం మహ్మదాపురం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల అవరణ లో ఉన్న చెత్తచెదారం లేకుండాచేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కాళీదాసు, ఉపాధ్యాయులు నరేందర్, బాబు, రమేష్, రామదాసు, ఊర్మిళ, ఇంద్రాసేనారెడ్డిలు పాల్గొన్నారు.

కొండ చిలువ హతం



హతమైన కొండచిలువ

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 18: మండలంలోని కోనారెడ్డి చెరువు సమీపంలో ఓ చిన్న కొండ చిలువ బుధవారం కనిపించడంతో మత్స్యకారులు కర్రలతో బాది చంపిన సంఘటన జరిగింది. కోనారెడ్డి చెరువు సమీపంలో కొండ చిలువ కనిపించిన వెంటనే అక్కడి మత్స్యకారులతో పాటు ప్రజలు చేరుకుని కర్రలతో బాదడంతో అక్కడిక్కడే మృతి చెందింది.

దోమ తెరల పంపిణీ

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 18 : మండలంలోని నల్లబెల్లిలో 50మంది పేదలకు దోమ తెరలను జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ది ఫర్టిలైజర్ కెమికల్స్ ట్రావన్‌కోర్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి విష్ణువర్ధన్ బుధవారం పంపిణీచేశారు. కార్యక్రమంలో ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ శ్రీలత, పల్లె దవాఖానా వైద్యురాలు డాక్టర్ సౌమ్య, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న రవీందర్

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 18: ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సంపేట పట్టణంలో బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చెన్నారావుపేట మండలం అడ్డబాట తండాకు చెందిన బోడ రవీందర్(35),మంగకు తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. కొన్నేళ్లుగా పట్టణంలోని అంగడి సెంటర్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవితాన్ని వెల్లదీస్తున్నారు. వివాహమై ఏళ్లు గడుస్తున్నా పిల్లలు కావడంలేదని భార్యాభర్తల మధ్య ఇటీవల మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన రవీందర్ బుధవారం తెల్లవారు జామున ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు.

గణపతి లడ్డూకు రూ.1,01,016

ఖానాపురం, సెప్టెంబరు 18 : మండల కేంద్రం శివారు టేకులతండాలోని గణపతి వద్ద నైవేద్యంగా సమర్పించిన గణపతి లడ్డూ వేలం పాటలో రూ.1,01,016లు పలికిన విషయం ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. ఇదే తండాకు చెందిన బోడ దేవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద లడ్డూ దాత శాఖమూరి ముఖేష్‌చౌదరి అందించిన ఐదు కిలోల లడ్డూకు సోమవారం వేలం పాట నిర్వహించారు. ఇదే తండాకు చెందిన బోడ రూప్‌సింగ్ - కమలమ్మ దంపతులు రూ.1,01,016 వేలం పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాట అనంతరం రూ.60వేలు చెల్లించగా, మిగతా డబ్బులు వచ్చే ఏడాది వినాయక చవితి వేడుకలకు ముందు అందించనున్నట్లు తండా వాసులు తెలిపారు.

• లడ్డూకు రూ.23,500

నల్లబెల్లి : మండల కేంద్రంలో యువ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డూకు మంగళవారం రాత్రి వేలం వేయడం జరిగింది. కరీంనగర్‌వాసి డాక్టర్ స్వప్నసురేష్ రూ.23,500 వేలం పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు.

ఎగ్‌పఫ్ తిని అస్వస్థత



చికిత్స పొందుతున్న యువకుడు

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 18: బేకరిలో ఎగ్ పఫ్ తిని ఓ యువకుడు అస్వస్థతకు గురైన సంఘటన బుధవారం వర్ధన్నపేట పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం... వర్ధన్నపేటలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న బెంగుళూరు బేకరిలో కడమంచి ఖాదర్ అనే యువకుడు ఎగ్ పఫ్ తినగా, అందులో కుళ్లిపోయిన గుడ్డు ఉండడంతో వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే తనతో ఉన్న స్నేహితుడు వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా బేకరిలో తినుబండారాలను అమ్ముతున్న సదరు యజమాని పై కేసు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. మునిసిపాలిటీ పరిధిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగి ప్రాణాల మీదకు వచ్చే వరకు అధికారులు వ్యవహరించడం సరికాదని చెపుతున్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా వీరారెడ్డి

రాయపర్తి, సెప్టెంబరు 18 : మండలంలోని బురహాన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఇంతల వీరారెడ్డిని ఎంపిక చేశారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గత అధ్యక్షుడు పల్లె మల్లేశ్ వివిధ కారణాలతో పార్టీ నుంచి సస్పెండ్ కాగా, నూతన అధ్యక్షుడిని ఎంపిక నిర్వహించినట్లు వారు. తెలిపారు.



WANTED
★ Wanted Academic Incharge, Physical Science Teacher and Ayas. Saketha High School, Bheemaram. Cell: 7207211007, 9246417889.
AJW-199194

TO-LET
★ For Offices, INSTITUTIONS, Opp : Life Line Hospital, Hanumakonda. Contact : 9246895797, 9849934404
AJW-199304

WANTED
★ Ward Boys and Arogyasri Assistant Operator 11am to 8pm Balaji Hospital, Opp RamLaxm Theatre, S.V.N. Road, Warangal. Cell: 9849070601, 9970033443, 8328267339
AJW-17179

కమర్షియల్ షట్టర్స్ సేల్/రెంట్
★ WGL-JPN రోడ్డు మహబూబియా స్కూలు ఎదురుగా శ్రీసాయి ప్లాజా (కోటక్ బ్యాంక్)లో 1st & 3rd ఫ్లోర్ యందు కమర్షియల్ షట్టర్స్ అమ్మకం లేదా కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9393223360
AJW-0430

WANTED HOSPITAL STAFF
★ LAB TECHNICIANS-BOYS ★ PHARMACY BOYS (మందుల షాపు) ★ OT BOYS కావలెను. సంప్ర: GUARDIAN HOSPITAL, MULUGUL'X' ROAD, WARANGAL. 12 TO 2 PM.
AJW-0426

అందుబాటులో పిల్లల డాక్టర్
★ డా॥ రవీంద్రబాబు పిల్లల వైద్య నిపుణులు, బేబీస్ లైఫ్ హాస్పిటల్ బస్టాండ్ దగ్గర. ప్రతిరోజు ఉ॥10-00 నుండి రాత్రి 9-00 వరకు చూడబడును. సంప్ర: 9032753764
AJW-199305

WANTED
★ నైట్ డ్యూటీ పని చేయుటకు స్వీపర్లు/ఆయాలు కావలెను. బేబీస్ లైఫ్ హాస్పిటల్, రోడ్ నెం.1, కాకాటీ కాలని, హన్మకొండ. సంప్ర: 9989510003
AJW-199306

అడ్మిషన్లకై సంప్రదించండి
★ నర్సింగ్ స్త్రీలు/పురుషులు, మెడికల్ ల్యాబ్ ఆపరేషన్ థియేటర్ (D.M.L.T) అనస్థీషియా ఆప్తాల్మిక్ రేడియో గ్రఫీ అడ్మిషన్లకై సంప్రదించండి. సంప్ర: 9177631014.
AJW-199311

WANTED
★ మా హోటల్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. భార్యాభర్తలకు అవకాశం కలదు. జీతం: 14000 ఇవ్వబడును (Food & Accommodation) సంప్ర: 9703455400
AJW-199195

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ మరియు సూపర్ వైజర్స్ అర్జెంటుగా కావలెను జీతం.12,000-14,000. సంప్ర: 9000463426.
AJW-199302

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

3+2 స్కీం కలదు